# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన


డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

సూర్యాపేట, నవంబర్ 28 : ఈ 30న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కోసం ఎన్నికల సామగ్రి పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ప్రియాంక సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజక వర్గ వ్యాప్తంగా 271 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటికి సంబంధించిన ఈవీఎం, వీవీ ప్యాట్స్, బ్యాలెట్ యూనిట్లుతో పాటు ఇతర ఎన్నికల సామగ్రి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

**అభ్యర్థులు సహకరించాలి..**

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరబ్రహ్మాచారి కోరారు. అభ్యర్థుల తరుపు ఏజెంట్లతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఆర్ఓ శ్యామ్‌సుందర్‌రెడ్డి, తాసీల్దార్లు కృకిష్ణయ్య, రంగారావు, మహేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, నవంబర్ 28 : ఎన్నికల నిర్వహణలో రూట్ మొబైల్ విధులు ప్రధానమైనవని, కావునా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ హాల్‌లో రూట్ మొబైల్స్ డ్యూటీ సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులపై సలహాలు, సూచనలు అందించారు. ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం, ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించడం చాలా ముఖ్యమైనవన్నారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వికాస్ ఫార్మసీ కళాశాలలో సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్స్ సిబ్బందితో మాట్లాడి భద్రత విషయంలో పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగభూషణం, సీఐలు రాజశేఖర్, అశోక్, సిబ్బంది ఉన్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు**

144సెక్షన్ అమల్లో ఉన్నందున ఐదుగురు కంటే ఎక్కువగా, గుంపులుగా ఉండవద్దని, సభలు, సమావేశాలు, ర్యాలీలు చేయొద్దని ఎస్పీ తెలిపారు. ఓటర్లను ప్రలోబాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నియమావళికి లోబడి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులు, యువత కేసుల్లో ఇరుకుంటే ఉద్యోగాలు, విదేశీ చదువుల విషయంలో సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రచారం సమయం ముగిసినందున స్థానికేతరులు వెళ్లిపోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

# అభివృద్ధికి అండగా నిలబడాలి


సూర్యాపేట టౌన్ : ఇంటింటి ప్రచారం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత

సూర్యాపేటటౌన్ , నవంబర్ 28 : కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి జగదీశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంత్రి సతీమణి సునీత పట్టణంలోని 34, 35, 46 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక లబ్ధి చేకూరిందన్నారు. ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడు జగదీశ్‌రెడ్డికి పార్టీలకతీతంగా అండగా నిలబడి భారీ మెజార్టీ కట్టబెట్టాలని కోరారు.

## బైక్ ర్యాలీకి తరలిన బీఆర్ఎస్ నాయకులు


నాగారం నుంచి తిరుమలగిరికి తరలివెళ్తున్న ఎంపీపీ మణీవెంకన్న

నాగారం, నవంబర్ 28 : ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ గెలుపును కోరుతూ తిరుమలగిరి మండల కేంద్రంలో మంగళవారం తలపెట్టిన బైక్ ర్యాలీకి నాగారం మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ కూరం మణీవెంకన్న, మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, బాలమల్లు, కిరణ్, రమేశ్, అంజయ్య, చంద్రమౌళి, పరశురాములు, లింగమల్లు, అశోక్, ఎల్లయ్య, శ్రీను, రాజు, యాదగిరి, సైదులు, వెంకన్న, శ్రీనివాస్ ఉన్నారు.

## మాదిగల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- టీ ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి పరశురాములు


సమావేశంలో మాట్లాడుతున్న పరశురాములు

బొడ్రాయిబజార్, నవంబర్ 28 : మనువాద బీజేపీతో అంటకాగుతూ మాదిగలను మోసం చేస్తున్న మందకృష్ణను మాదిగలంతా ఏకమై బహిష్కరించాలని టీ ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి పాలడుగు పరశురాములు పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాయ మాటలు చెబుతూ మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను మాదిగలు నమ్మరన్నారు. ఎస్సీల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మాదిగ, మాదిగ ఉప కులాలను కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబ్బ రమేశ్, కనుకు జానయ్య, రాష్ట కార్యదర్శి పల్లేటి లక్ష్మణ్‌మాదిగ పాల్గొన్నారు.

## సూర్యాపేటలో అభివృద్ధికి, అరాచకానికి మధ్య పోరు

- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ రవిబాబు


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు రవిబాబు

బొడ్రాయిబజార్, నవంబర్ 28 : సూర్యాపేట నియోజక వర్గంలో అభివృద్ధికి, అరాచకానికి మధ్య పోరు జరుగుతున్నదని ప్రజలంతా అభివృద్ధి వైపు నిలబడి మంత్రి జగదీశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ అనుములపురి రవిబాబు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజక వర్గ ప్రజలు రాజకీయ చైతన్యులై ఈ ఎన్నికల్లో అభివృద్ధి చేసే వారిని ఎన్నుకుంటారన్నారు. ప్రజలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, యువత బీఆర్ఎస్‌కు అండగా నిలిచి కారు గుర్తుపై ఓటు వేసి మంత్రి జగదీశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## డిసెంబర్‌లో జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

సూర్యాపేట అర్బన్, నవంబర్ 28 : రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ వారంలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు డీఈఓ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సిద్ధం కావాలని సూచించారు. ప్రదర్శనలో భాగంగా ఆరోగ్యం, జీవితం, వ్యవసాయం, సమాచారం, రవాణా, కంప్యూ్యరైజేషన్ థింకింగ్‌పై పోటీలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి దేవరాజు సెల్ 9989487087 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# ప్రచారం పరిసమాప్తం

- చివరిగా రోడ్‌షోలు, ర్యాలీలతో బల ప్రదర్శనలు
- బీఆర్ఎస్‌కే జై కొట్టిన జనం
- ఇక పోల్ మేనేజ్‌మెంట్‌పైనే అందరి దృష్టి
- పకడ్బందీగా పోలింగ్‌కు ఏర్పాట్లు
- నేడు సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది
- రేపు ఉదయం 7 గంటల నుంచి పోలింగ్

సూర్యాపేట, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : ఇరవై ఐదు రోజులుగా కొనసాగిన ఎన్నికల ప్రచారాలు మంగళవారంతో ముగిశాయి. నవంబర్ 3న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయగా నాటి నుంచి 25 రోజుల పాటు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల్లో ఆయా పార్టీలు, ఇండిపెండెంట్లు జోరుగా ప్రచారం చేశారు. డీజేల జోరు, మైకుల హోరు, కార్యకర్తల ఇంటింటి ఓటు అభ్యర్థనలు, వాహనాల్లో పాటలతో హోరెత్తిన ప్రచారం ముగియడంతో ఒక్కసారిగా వాతావరణం ప్రశాంతంగా మారిపోయింది. ప్రచారం చివరి రోజున సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో కనివిని ఎరుగని రీతిన భారీ ర్యాలీలు తీసి కార్నర్ మీటింగ్‌ల్లో ప్రసంగించారు. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా 10వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. అప్పటికే టీఆర్ఎస్ అభ్యర్థులు ఖరారు కావడంతో నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచే పార్టీ అభ్యర్థుల ప్రచారాలు ప్రారంభమయ్యాయి. నవంబర్ 15న నామినేషన్ల ఉపసంహరణ పూర్తికాగా అన్ని పార్టీల అభ్యర్థులతో పాటు బరిలో ఉన్న ఇండిపెండెంట్ల ప్రచారాలు జోరందుకున్నాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు ఇతర పార్టీలు, ఇండిపెండెంట్లు కలిపి జిల్లాలో మొత్తం 92 మంది ఉండగా సూర్యాపేటలో 20, తుంగతుర్తిలో 14, కోదాడలో 34 మంది, హుజూర్‌నగర్‌లో 24 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం ఢిల్లీ నుంచి స్థానిక నాయకుల వరకు ప్రచారాల్లో పాల్గొన్నారు. భారీ ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు, బహిరంగ సభలు, ఆత్మీయ సమ్మేళనాలతో 25 రోజుల పాటు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు కార్యకర్తల కోలాహలం, మైకుల మోతలు కొనసాగాయి.

మొత్తం మీద ప్రచారాలు ముగియడంతో పోలింగ్ మోబిలైజేషన్‌కు ఆయా పార్టీలు, అభ్యర్థులు సన్నద్ధమవుతున్నారు.

## జ్యోతిబా పూలే ఆశయ సాధనకు పాటుపడాలి

- బీసీ సంక్షేమ సంఘం నాయకులు


పూలే విగ్రహం వద్ద నివాళి అర్పించి మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

బొడ్రాయిబజార్, నవంబర్ 28 : బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహాత్మా జ్యోతిబాపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణపిళ్లై అన్నారు. పూలే వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంజీ.రోడ్‌లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జ్యోతిబాపూలే సిద్ధాంతాలే దేశాభివృద్ధికి మూలమన్నారు. విద్య ద్వారానే వివేకం వస్తుందని వివేకంతో ప్రజలంతా దేశాభివృద్ధికి తోడ్పడుతారని గట్టిగా నమ్మిన వ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కంచుకొమ్ముల వెంకట్, బయ్యా మల్లికార్జున్, బెల్లి నర్సయ్య, మన్నె హరి ప్రసాద్, నరంశెట్టి రామారావు, అన్నపర్తి పద్మ, కోడూరి నిర్మల, అనసూయ, వెంకటమ్మ, న్యాయవాదులు కొంపెల్లి లింగయ్యయాదవ్, బొల్లెద్దు వెంకటరత్నం, ఏడిండ్ల అశోక్, శివకుమార్, బుద్ధ సత్యనారాయణ, నర్సయ్య, మట్టపల్లి లింగయ్య పాల్గొన్నారు.